బంద్ అని తెలిసినా.. బారులు

రైతులు పత్తిని ట్రాక్టర్లో లోడ్ చేసుకొని వేకువజామునే తీసుకొచ్చి సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద క్యూలైన్లో పెట్టుకుంటున్నారు. మూడు రోజులపాటు కొనుగోలు జరగదనే ముందస్తు సమాచారం అందినా గురువారం మునుగోడు మండలంలో ఉన్న మూడు సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రెండు రహదారుల వైపు వందలాది ట్రాక్టర్లతో బారులు తీరాయి. పంటను పండించేందుకు ఎన్ని కష్టాలు పడతామో అమ్ముకునేందుకు అంతకంటే రెట్టింపు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయా కేంద్రాల వద్ద వేచి ఉన్న రైతులు ఆవేదన వెల్లబోసుకున్నారు.

– మునుగోడు, న్యూస్‌టుడే:

డీఆర్‌వోగా అమరేందర్

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ అధికారిగా అమరేందర్ గురువారం కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

ఎంజీయూలో ముగిసిన శిక్షణ

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఎడ్యునెట్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో పది రోజులుగా ఎంజీయూలో నిర్వహిస్తున్న మిషన్ లెర్నింగ్, ఏఐ శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. శిక్షణ పూర్తిచేసుకున్న వారిని వర్సిటీ అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా.వై.ప్రశాంతి అభినందించారు. ఆమె మాట్లాడుతూ శిక్షణ ద్వారా విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, పైతాన్ వంటి సాంకేతిక అంశాల్లో నైపుణ్యాలను పెంచుకున్నారని తెలిపారు. ప్రిన్సిపల్ సుధారాణి, ద్వారకారెడ్డి, సాయికృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగమేదైనా.. ఇచ్చేస్తున్నారు మందుబిల్లు

సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం ఎర్రపహాడ్ గ్రామంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఔషధ దుకాణాన్ని జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి.. సంబంధిత యజమానిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలో ఓ వ్యక్తి అనుమతుల్లేని రూ.38,382 విలువైన 31 రకాల మందులను విక్రయిస్తుండగా.. జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్విన్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు చేసి కేసు నమోదు చేశారు.

ఈనాడు, నల్గొండ:

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఔషధ నియంత్రణ అధికారులు ఇటీవల బృందాలుగా విడిపోయి ఏకకాలంలో దుకాణాలపై ఆకస్మిక దాడులు చేశారు. జ్వరం, కడుపు నొప్పి, ఒళ్లు నొప్పులు, తలనొప్పితో ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ దుకాణాలకు వెళ్తే.. ఇష్టారాజ్యంగా మందులు ఇస్తున్నారు. ఫిజిషియన్ల శాంపిళ్లు, మెడికల్ రిప్‌లు, ఫార్మా సంస్థలు ఇచ్చే ఉచిత నమూనాల ఔషధాలు, కాలం చెల్లిన వాటిని సైతం అమాయక గ్రామీణ ప్రజలకు అంటగడుతున్నారు. కొనుగోలు చేస్తున్న మందులు నాణ్యమైనవా, నిల్వ చేసే ప్రక్రియ ఎలా ఉంది, ఫార్మాసిస్టులు ఉన్నారా, ఏయే సంస్థల మందులు విక్రయిస్తున్నారు, డీ, బీ ఫార్మసీ చేసిన వారున్నారా, ఇలా పరిశీలించుకుంటూ పోతే ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా ఉన్న 1,290లకు పైగా మెడికల్ దుకాణాల్లో ఇవేవీ కనిపించడం లేదు. 80 శాతం దుకాణాలకే అనుమతులు ఉండగా మిగిలిన 20 శాతం దుకాణాలు అనధికారికంగానే నిర్వహిస్తున్నారు.

ఎర్రపహాడ్ గ్రామంలో తనిఖీలు చేస్తున్న ఔషధ నియంత్రణ అధికారుల బృందం

బినామీ పేర్లతో..

బీ ఫార్మసీ చదివిన వారి ధ్రువపత్రాలను అడ్డెకు తీసుకుని పదో తరగతి, ఇంటర్ చదివినవారితో ప్రజారోగ్య దుకాణాలను సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఎక్కువగా నిర్వహిస్తున్నారు. వైద్యులు ఒక ప్రముఖ సంస్థకు చెందిన ఔషధం రాస్తే అనుమతులు లేని, నిషేధిత మందులను రోగులకు అంటకట్టి సొమ్ము చేసుకుంటున్నారు. చాలా చోట్ల కొనుగోలు దారులకు బిల్లులు ఇవ్వడం లేదు. మూత్రపిండాలకు, రక్తపోటుకు, మధుమేహానికి సంబంధించి కొన్ని మందు బిళ్లలను వాడొద్దని ఔషధ నియంత్రణాధికారులు బహిరంగంగా చెప్పారు. కానీ చాలా చోట్ల వీటినే విక్రయిస్తున్నారు. కొనుగోలుదారులు కచ్చితంగా వైద్యులు రాసిన ఔషధాలను, సంస్థలకు చెందిన మందులను కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు.

చెత్త శుద్ధి లోపం..

సూర్యాపేట పురపాలిక, న్యూస్‌టుడే

పురపాలికల్లో చెత్త సేకరణ, తరలింపు ప్రహసనంగా మారుతోంది. చాలా ఇళ్లల్లో వ్యర్థాలను నిల్వ చేసేందుకు డబ్బాలు పంపిణీకి నోచుకోలేదు. ఏళ్ల క్రితం ఇచ్చిన వాటిలో చాలా ఇళ్లలో పాడైపోయాయి. గతంలో ఇంటింటి చెత్త సేకరణకు వాహనాల్లో రెండు అరలకు ఏర్పాటు చేశారు. ప్రజలకు ఇచ్చిన డబ్బాల్లో నిల్వ చేసిన వాటిని అందులో వేసేవారు. ప్రస్తుతం డబ్బాలు అందజేయాలన్నా, వాహనాలకు రెండు అరలు ఏర్పాటు చేద్దామన్నా బల్దియాలకు నిధుల లేమి సమస్యగా మారాయి.

రోజువారీగా చెత్త సేకరణ వివరాలు (టన్నుల్లో)

	జిల్లా పురపాలిక చెత్త సేకరణ
సూర్యాపేట	5 / 210
నల్గొండ	8 / 320
యాదాద్రి	6 / 180

"తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, వాహనాల్లో డంపింగ్‌యార్డుకు తరలించే సమయంలో కిందపడకుండా కవర్లు కప్పాలని పురపాలక పట్టణాలభివృద్ధి సంస్థ మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు ఏ పురపాలికలో అమలు కావడం లేదు."

"సూర్యాపేట మున్సిపాలిటీలో 39,800 నివాస గృహాలున్నాయి. ఏడాదిన్నర క్రితం సుమారు ఐరవై వేల ఇళ్లకు తడి, పొడి చెత్త సేకరణకు బుట్టలు అందజేశారు. మిగతావారు అంతకుముందు ఇచ్చిన వాటినే వినియోగిస్తున్నారు. మొత్తంలో కొన్ని దెబ్బతిన్నాయి. దీంతో తడి, పొడి చెత్తను అత్యధికులు ఒకే బుట్టలో వేస్తున్నారు."

చొరవ చూపితేనే ప్రయోజనం

పుర అధికారులతోపాటు ప్రజలు సైతం చొరవ కనబరిస్తేనే ఆశించిన ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఇంటింటికీ తడి, పొడి చెత్త నిల్వ కోసం రెండు డబ్బాలు పంపిణీ చేయాలి. వాహనాల్లో ప్రత్యేకంగా అరలు ఏర్పాటు చేయడంతో పాటు తరలించే సమయంలో చెత్త కిందపడకుండా ప్లాస్టిక్ కవర్లతో కప్పాలి. దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఇందులో ప్రజల భాగస్వామ్యం కీలకం.

సూర్యాపేటలో ఎలాంటి కప్పు లేకుండా ట్రాక్టర్‌లో చెత్త తరలింపు

తరలింపులోనే తిప్పలు

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 19 పురపాలికల పరిధిలో రోజుకు టన్నుల కొద్ది చెత్త సేకరణ జరుగుతోంది. దీనిని డంపింగ్ యార్డులకు వాహనాల్లో తరలిస్తున్నారు. తడి, పొడి చెత్త వాటిని ప్రత్యేకంగా నిల్వ చేయాలి. వ్యర్థాలను ఆటోలు, ట్రాక్టర్లలో డంపింగ్ యార్డుకు తరలించే సమయంలో పైభాగంలో ఎలాంటి కవర్లు కప్పకపోవడంతో చెత్త రోడ్లపై పడుతోంది. పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి.

వ్యర్థాలను వేరుచేసి ఇవ్వాలి: శ్రీనివాస్, పుర కమిషనర్, సూర్యాపేట

పురపాలిక ప్రజలు ఇళ్ల వద్దకు వచ్చే చెత్త ట్రాక్టర్లకు చెత్తను వేరుచేసి ఇవ్వాలి. ఇప్పటికే ఈ విధానం అమలు చేస్తున్నాం. మరింత మెరుగునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సామాజిక శౌచాలయాల నిర్మాణాలకు కసరత్తు

హాయిగా పోవచ్చు... ఇక ఒంటికి, రెంటికి..

రాజపేట, భువనగిరి, న్యూస్‌టుడే : పలు అవసరాల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే ఆడ, మగ అని తేడా లేకుండా ఒంటికి, రెండుకు నానా ఇబ్బందులు పడాల్సిందే. ఇక మహిళల బాధ చెప్పనలవి కాదు. ఇలాంటి ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధిహామీ పథకం కింద సామూహిక మరుగుదొడ్డి పథకాన్ని రూపొందించింది. ఈ విషయమై సంబంధిత మార్గదర్శకాలను వివరిస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. సంబంధిత అధికారులు జిల్లాలో అవసరమైన ప్రాంతాల ఎంపికపై క్షేత్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. రూ.3 లక్షల వ్యయంతో ఆధునిక పద్ధతిలో చేపట్టే ఈ నిర్మాణంతో ఇక నుంచి ఆ ఇబ్బందులు తప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 71 మండలాలకు సంబంధించి కనీసం 300లకు తక్కువ కాకుండా స్థలాల గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

70-30 శాతం భాగస్వామ్యంతో..

★ రూ.3 లక్షల వ్యయంతో చేపట్టే సామాజిక మరుగుదొడ్డి నిర్మాణానికి అంచనా వ్యయంలో 30 శాతం స్థానికంగా ఆయా గ్రామ పంచాయతీలు భరించాల్సి ఉంది. వ్యక్తిగత మరుగుదొడ్డి వినియోగించుకునే వారి నుంచి రూ.5, మూత్రశాలలు వినియోగించుకునే వారినుంచి రూ.2 వసూలు చేసుకోవచ్చని అధికారులు సదరు నిబంధనల్లో పేర్కొన్నారు. చిన్నపిల్లలు, అంగవైకల్యంతో బాధపడే వారికి మినహాయిస్తూ వారి నుంచి ఎలాంటి ఛార్జి వసూలు చేయరాదని వివరించారు.

★ వారంలో ఏడు రోజులు (సెలవు దినాలతో పాటు) ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు వీటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యల కోసం పలు సూచనలు చేశారు. సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.2.10 లక్షలు మంజూరు చేస్తే గ్రామ పంచాయతీ నిధుల నుంచి రూ.90 వేలు వెచ్చించాల్సి ఉంటుంది. ఇందుకు స్థానికంగా 120 చ.గజాల అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి, అధికారుల ద్వారా ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుంది.

అవసరాన్ని బట్టి మంజూరు..

ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి ప్రభుత్వ పరంగా మంజూరు ఉంటుందని అధికార వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు, రద్దీ కూడళ్లు, వార సంతలు నిర్వహించే ప్రాంతాల్లో వీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి వెళ్లేవారు ఆ అవసరాలు తీర్చుకోవడానికి అనువైన స్థలం లేక ఇబ్బందులు పడే పరిస్థితులు ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేకం ఉన్నాయి.

★ వారసంతల ద్వారా స్థానికంగా గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరుతున్నా సదరు సదుపాయాలు కల్పించని పెద్ద గ్రామాలూ లేకపోలేదు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాన్ని స్థానిక గ్రామ పంచాయతీ అనువైన స్థలం ఎంపిక చేసి నిర్మాణానికి సహకరిస్తే పల్లెలు సైతం స్వచ్ఛ గ్రామాలుగా మారుతాయనడంలో సందేహం లేదు.

చట్టాలపై అవగాహన అవసరం

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: పిల్లలు బాగా చదవడంతో పాటు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి దీప్తి సూచించారు. నల్గొండలోని ఆర్‌పీరోడ్డులో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. బాలల హక్కులు, చట్టాలు, లైంగిక వేధింపులు, ఈవ్‌టీజింగ్ తదితర అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. ఎంఈవో అరుంధతి, హెచ్‌ఎం ఇఫాత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి

ముమ్మరంగా యూజీడీ పనులు: ఎస్ఈ

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే: మిర్యాలగూడలో రూ.170 కోట్లతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు ప్రజారోగ్య శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని యూజీడీ, తాగునీటి పనులను పరిశీలించి మాట్లాడారు. ఇప్పటి వరకు 17 కిలో మీటర్ల యూజీడీ పైపులైను నిర్మాణం పూర్తి చేశామని.. పాత పైపులైన్లను శుభ్రపరచే కార్యక్రమం సైతం కొనసాగుతుందన్నారు. దీంతో పాటు మురుగు నీటి శుద్ధి కేంద్రం పనులు సైతం చేపడతామన్నారు. అమృత్ పథకంలో భాగంగా రూ.93.60కోట్లతో పట్టణంలో పలు ఫిల్టర్ బెడ్లు, పంప్ హౌస్‌లతో పాటు 11 నూతన ట్యాంకుల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. మూడు ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభం కాగా మిగిలిన వాటికి భూ సేకరణ జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్‌ను కలవగా..పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఈతలు సత్యనారాయణ, మనోహరి, జేఈఈ సాయితేజ, కౌన్సిలర్లు రుణాల్‌రెడ్డి, రవినాయక్, నాగరాజు, అమరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వెల్లివిరిసిన చిరుత్సాహం

నాంపల్లి: బాలల దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో గాంధీజీ ఇంగ్లిషు మీడియం పాఠశాల చిన్నారులు

నల్గొండ: ప్రభుత్వ ఉన్నత పాఠశాల జేబీఎస్‌లో పెళ్లి తంతు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నల్గొండలోని మాధవ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జేబీఎస్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులు, వైద్యులు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, గిరిజన తదితర వేషధారణలు ప్రదర్శించారు. హెచ్‌ఎం డా.కె.పద్మకుమారి, ఉపాధ్యాయులు రేపాక నర్సింహారెడ్డి, డి.రేణుక, ఎన్.శ్రీనివాస్, పి.ప్రవీణ్, ఎండి.అలీం, ప్రతిమ పాల్గొన్నారు. - నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే:

బాలల సంరక్షణ అందరి బాధ్యత: కలెక్టర్

నల్గొండ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో అనాథ బాలల సంరక్షణ అందరి బాధ్యతని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని గురువారం బాలసదన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తల్లిలేని పిల్లలకు పాలను పట్టించేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వసతి గృహంలో బాలలతో కలిసి సంబురాలు నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, మేనేజర్ దుర్గా భవాని, కృష్ణ, గణేష్ పాల్గొన్నారు.

బాలసదన్ చిన్నారులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి

VIKAS COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
(Approved by PCI, Permitted by Govt. of T.S. Affiliated to JNTU Hyderabad)
Rayanigudem (V), Suryapet (M & Dist), TS.
Email: vikassuryapet@gmail.com, www.vikascps.com
Contact. 9866088883, 9866088884, 9866302299, 9945520215, 9849200439

SPOT ADMISSION INTO B.PHARMACY & PHARM.D 1st Year 2024-25
VACANCY POSITION
B.PHARMACY – 10 SEATS
PHARM.D - 02 SEATS

ELIGIBILITY – INTERMEDIATE (M.P.C/Bi.P.C)
Applications are invited from eligible candidates for the academic year 2024-25 under **SPOT ADMISSION** into 1st year B.Pharmacy and Pharm.D courses interested candidates can attend the spot admission with original certificates and required fee on or before 16/11/2024 at 5:00pm in the college premises. Admission will be made as per guidelines given by the Convenor TGEAPCET-2024.
Principal

రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: తెలంగాణలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషా విషయంలో బీసీ, ఇతర కుల సంఘాలు, ప్రజల నుంచి అభ్యర్థన లను, సలహాలను, దరఖాస్తులను స్వీకరించేందుకు ఈ నెల 16న నల్గొండ కలెక్టరేట్‌కు ప్రత్యేక కమిషన్ ఛైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు, సెక్రటరీ బి.సైదులు వస్తారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే చర్యలు:ఎస్పీ

నల్గొండ నేరవిభాగం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్జాలబావి వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఏకేపీ కేంద్రాల వద్ద ఇబ్బందులు తలెత్తితే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

ముందుగానే పరీక్ష కేంద్రం చూసుకోండి

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: గ్రూప్-3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందే చూసుకోవాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ కోరారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 17, 18 తేదీల్లో పరీక్షలు ఉంటాయని చెప్పారు. నల్గొండలో 60, మిర్యాలగూడలో 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు ఆధార్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, పాస్‌పోర్టు లేదా ఇతర ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక దానిని తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఆర్‌వో అమరేందర్, అధికారులు పాల్గొన్నారు.

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: గ్రూప్-3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్‌ల పాత్ర కీలకమని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నల్గొండ కలెక్టరేట్‌లో గురువారం గ్రూప్-3 పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

ఆలయాలు ముస్తాబు

నల్గొండ కల్చరల్, న్యూస్‌టుడే: కార్తిక మాసంలో వచ్చే పౌర్ణమి రోజున దేవాలయంలో 360 ఒత్తులు వెలిగించి స్వామివారికి అభిషేకం జరిపించాలని భక్తులు కోరుకుంటారు. శుక్రవారం పౌర్ణమి సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం అభిషేకాలు, దీపారాధన, సాయంత్రం ఆకాశ దీపారాధన, దీపోత్సవం, జ్వాలాతోరణం నిర్వహిస్తారు. కొన్ని ఆలయాల్లో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో...

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో, చెర్వుగట్టు జడల రామలింగేశ్వరస్వామి, పానగల్ ఛాయాసోమేశ్వరస్వామి, పచ్చల సోమేశ్వరస్వామి, వాడపల్లిలోని ఆగస్త్యేశ్వరస్వామి, నాగార్జున సాగర్‌లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. చెర్వుగట్టు పార్వతీ జడలరామలింగేశ్వరస్వామి, పానగల్ ఛాయాసోమేశ్వరాలయంలో, రామకోటి స్తూప, సంతోషీమాత ఆలయంలో వైభవంగా జ్వాలాతోరణం నిర్వహిస్తారు.



దీపాల అలంకరణలో ఛాయాసోమేశ్వరాలయం

☛ పౌర్ణమి రోజున నిర్వహించే పూజ చాలా గొప్పది. భక్తులు స్వామివారికి స్వయంగా అభిషేకం చేసేందుకు పానగల్ ఛాయాసోమేశ్వరాలయంలో అనుమతిస్తామని అర్చకుడు ఉదయ్‌శర్మ తెలిపారు.

విద్యార్థినులు క్రీడల్లో రాణించాలి

విజేతలకు బహుమతి అందజేస్తున్న ఆర్డీవో రమణారెడ్డి

నల్గొండ జిల్లా గురుకుల పాఠశాల విద్యార్థినులకు పదో జోనల్‌స్థాయి క్రీడ పోటీలు గురువారం ముగిశాయి. ఈ క్రీడల్లో ఉమ్మడి జిల్లా నుంచి 800 మంది విద్యార్థినులు, 18 మంది పీడీ, పీఈటీలు పాల్గొన్నారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో వెంకన్న, ప్రిన్సిపల్ శిరీష, జ్యోతిర్మయి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. అండర్-17, 19 ఓవరాల్ ఛాంపియన్ డిండి పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు.

డిండి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆర్డీవో రమణారెడ్డి సూచించారు. గురుకుల విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయిలో కాకుండా ఒలింపిక్ క్రీడల్లో రాణించాలన్నారు. డిండిలో నాలుగు రోజుల నుంచి జరుగుతున్న ఉమ్మడి

దాడిని నిరసిస్తూ ఉద్యోగుల ధర్నా

నల్గొండ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వికారాబాద్ కలెక్టర్, ఇతర ఉద్యోగులపై దాడిని నిరసిస్తూ గురువారం భోజన విరామ సమయంలో కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ ఐకాస అన్ని శాఖల సంఘాల ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అధికారులకు, ఉద్యోగులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. ధర్నాలో సంఘాల ప్రతినిధులు నాగిళ్ల మురళి, అశోక్‌రెడ్డి, గుండా వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సైదులు, కృష్ణమూర్తి, నర్సింహాచారి, లక్ష్మయ్య, రాజు, రమ్య, సుధ, రుణాదేవి, నారాయణస్వామి పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్ : వరంగల్ - ప్రాంతీయ కార్యాలయం : నల్గొండ
దేవరకొండ బ్రాంచి (6237), నల్గొండ-508248.
ఫోన్: 9490157259, email: devarakonda6237@apgvbank.in

అనుబంధం – IV-A [నిబంధన 8(6) అంశాలు చూడండి]

స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్గిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్** అధీకృత అధికారిచే నిర్మాణాత్మక / భౌతికంగా స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే "వున్నది ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై **30-11-2024 తేదీన** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడుననీ, రుణగ్రస్తులను **ఋణగ్రహీతలు : శ్రీ కానుల లింగాచారి, తండ్రి: భగవతా చారి,** ఇంటి నెం.20-102, గాంధీనగర్, జ్యోతి హాస్పిటల్స్ దగ్గర, దేవరకొండ-508246, **హామీదారు: శ్రీ మహేశ్వరం పరిపూర్ణాచారి, తండ్రి: వెంకటయ్యాచారి,** ఇంటి నెం.17-28, బీయస్ఆర్ కాలనీ, దేవరకొండ రోడ్డు, నల్గొండ జిల్లా, **లోన్ అకౌంట్ నెం: (Term Loan) 73162533077** నుంచి రుణదాతకు బకాయిపడిన మొత్తం అగు **29-10-2024 తేదినాటికి** చెల్లించవలసిన **బకాయి రూ.8,14,745/- (అక్షరాల ఎనిమిది లక్షల పద్నాలుగు వేల ఏడు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** + వడ్డీ & ఖర్చులు మొ॥ నాటితో సహా గల మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఈ-వేలం యొక్క తేది : 30-11-2024, సమయం : ఉ॥ 11-00 గం॥ నుండి మ॥ 12-00 గం॥ వరకు;
రిజర్వుధర : రూ.12,00,000/-; ధరావత్తు : రూ.1,20,000/-
ఇవండి స్వీకరించుటకు ఆఖరు తేది & సమయం : **తేది.28-11-2024 మ॥ 3-00 గం॥ వరకు.**
బయానా: రూ.1,20,000/- రిజర్వుధరలో 10%ను ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంక్ లేదా షెడ్యూల్ బ్యాంక్ ద్వారా ఎపిజివిబి, దేవరకొండ బ్రాంచ్ (6237), నల్గొండ జిల్లా పేరున డిడి తీసి చెల్లించవలెను.

ఆస్తి యొక్క షెడ్యూలు / స్థిరాస్తుల వివరములు

నల్గొండ రిజిస్ట్రార్, దేవరకొండ సబ్-రిజిస్ట్రార్ యొక్క న్యాయపరిధిలో, నల్గొండ జిల్లా-508248, దేవరకొండ, జ్యోతి హాస్పిటల్ దగ్గర, గాంధీనగర్, సర్వే నెం.685, బ్లాక్ నెం.20, ఇంటి నెం.20-102 నందు 121.0 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో 641.0 చ॥అ॥ ప్లింత్ ఏరియాలో నిర్మించిన రెసిడెన్షియల్ ఇంటికి సంబంధించిన యావదాస్తి **ఈ దిగువ హద్దులలో : తూర్పు :** మిర

వలపు వల.. చిక్కారో విలవిల

- నాంపల్లి, న్యూస్‌టుడే

అక్రమంగా డబ్బు సంపాదించడంలో సైబర్ నేరగాళ్లు ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవడం లేదు. వీడియో కాల్ చేసి అందులో నగ్నంగా కనిపించి, స్క్రీన్‌షాట్లు తీసుకొని బెదిరించి డబ్బులు వసూలు చేయడం లాంటివి ఈ మధ్య ఎక్కువై పోయాయి. ఇలాంటి వీడియో కాల్స్‌తో సైబర్ కేటుగాళ్లు నిలువెల్లా దోచుకుంటున్నారు.

తాజాగా ఓ ఎమ్మెల్యేనూ వీడియో కాల్ కంగారు పెట్టించింది. అర్ధరాత్రి గుర్తుతెలియని నంబర్ నుంచి వచ్చిన వీడియో కాల్‌కు సదరు ఎమ్మెల్యే స్పందించారు. ఆ వెంటనే ఫోన్ స్క్రీన్‌పై మహిళ నగ్నంగా కనిపించింది. ఒకటి రెండు సెకన్లపాటు ఏం జరుగుతుందో ఎమ్మెల్యేకు అర్థం కాలేదు. వెంటనే అప్రమత్తమై కాల్ కట్ చేశారు. మరునాడు ఉదయం హైదరాబాద్ వెళ్లి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోన్ నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టి ఈ కాల్ ఉత్తర్‌ప్రదేశ్ నుంచి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఇలా సైబర్ వలపు వలలో చిక్కిన బాధితులు కొందరు బయటకు చెప్పుకోలేక భారీగా నష్టపోతున్నారు.

మత్తులో ఉంటారని.. అర్ధరాత్రి ఎంచుకొని..

కరోనా తర్వాత సెల్‌ఫోన్, డేటా వినియోగం పెరిగింది. దీన్ని ఆసరాగా తీసుకొని వీఐపీలు, డాక్టర్లు, పోలీసులు, ఉద్యోగులు, మహిళలు, యువతులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు చెలరేగిపోతున్నారు. అందమైన అమ్మాయిల డీపీలు పెట్టి, వాట్సాప్‌లో తొలుత చాటింగ్.. తర్వాత వీడియో కాల్స్ చేస్తున్నారు. వాటిని రికార్డ్ చేసి డబ్బులివ్వాలని బ్లాక్ మెయిల్‌కు దిగుతున్నారు. ఇందుకు రాత్రి సమయాన్ని ఎంచుకుంటున్నారు. ఆ వేళలో మద్యం తాగి ఉంటారు కాబట్టి సులువుగా తప్పు చేస్తారనేది వ్యూహంగా తెలుస్తోంది.

మాట్లాడేది మనిషే కాదు.. వాస్తవానికి ఫోన్ స్క్రీన్‌పై నగ్నంగా కనిపించేది, మాట్లాడేది యువతులు, మహిళలు కాదు. అదంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)లో సృష్టించిన సాఫ్ట్‌వేర్. ఇది నేరగాళ్లు చెప్పినట్లే నడుచుకుంటుంది. చాటింగ్, వీడియో కాల్స్‌కు ఎలా స్పందించాలో ఈ సాఫ్ట్‌వేర్‌లో ముందే పొందుపరుస్తారు. దీంతో ఎలాంటి అనుమానం రాదు. ఇది తెలియక అవతలివైపు నిజంగా.. మనిషే ఉందన్న భ్రమలో చాలామంది వారు చెప్పినట్లు చేసి, నష్టాల పాలై కష్టాలు కొని తెచ్చుకుంటున్నారు.

నేరగాళ్లకు సమాచారమిచ్చేది మీరే... ఎక్కడో యూపీ, నోయిడా, కాంబోడియా, థాయిలాండ్ దేశాల్లో కూర్చొని నేరాలకు పాల్పడే వారికి మీ డేటా ఎలా వెళ్లిందనే అనుమానం రావొచ్చు. వారికి ఆ డేటా అందజేసేది మీరే. ప్రతి చిన్న వ్యవహారాన్ని ఫొటో, వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పెడుతుంటారు. మీ చరవాణి నంబర్, కుటుంబీకుల వివరాలు, పెళ్లి, పుట్టినరోజు తదితర వివరాలన్నీ మీ ఫేస్‌బుక్, ఇతర వాటితో తెలుసుకుంటారు. అందుకే వీలైనంత వరకు ప్రైవసీ ఉండేలా సెట్టింగ్స్ మార్చుకోండి.

కాల్ వస్తే ఏం చేయాలి... అపరిచిత వీడియో కాల్స్ వస్తే.. ముందువైపు కెమెరాపై చూపుడు వేలు పెట్టి లిస్ట్ చేయాలి. అవతలివైపు ఉన్నది మీకు తెలిసిన వారైతేనే కాల్ కొనసాగించాలి. అనుమానాస్పద వ్యక్తులు అనిపిస్తే వెంటనే కట్ చేయాలి. వాస్తవానికి మీరేం చేయకపోయినా వీడియో కాల్స్ మాట్లాడితే.. మీ ముఖాన్ని క్యాప్చర్ చేసి, డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా మీకే పంపి డబ్బులు డిమాండ్ చేస్తారు. చేతిలో ఫోన్‌లో అందమైన రూపం ప్రత్యక్షమైందని అవగాహన లేకుండా వలపు వలలో చిక్కారో బయటపడేందుకు చేతి చమురు వదులుతుంది సుమా.

అవగాహన కల్పిస్తున్నాం:

నవీన్‌కుమార్, నాంపల్లి సీఐ

ఎన్ని రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయో ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. అయినా ఏమరుపాటుగా ఉండి, బ్లాక్‌మెయిల్‌కు గురై రూ. లక్షల్లో డబ్బులు పోగొట్టుకుంటున్న ఉదంతాలు జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి నేరాలు జరిగిన వెంటనే నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ (1930) లేదా సమీపంలోని సైబర్ క్రైం సెల్, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.

చిల్లాపురంలో జనజాతర (పాతచిత్రం)

దర్శనం..

ఏడాదిలో ఒక్కసారే..!

నేడు చిల్లాపురం జాతర

సంస్థాన్‌నారాయణపురం, న్యూస్‌టుడే: ఏ ఆలయంలోనైనా ఏడాది పొడవునా పూజలు జరుగుతుంటాయి. కొన్నింటిలో కొన్ని నెలలపాటు తెరిచి మళ్లీ మూసేస్తారు. కానీ సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిల్లాపురం గ్రామంలో ఉన్న స్వయంభూ రామలింగేశ్వరస్వామి ఆలయానికి ఒక ప్రత్యేకత ఉంది. ఏడాదిలో ఒక్క రోజు మాత్రమే ఈ ఆలయం తెరుచుకుంటుంది. ఆ ఒక్క రోజే వేల మందికి పైగా భక్తులు దర్శించుకుంటారు. ఏటా కార్తిక పౌర్ణమి రోజున ఈ ఆలయ తలుపులు తెరుచుకోవడం ఇక్కడి విశేషం.

900 ఏళ్ల నాటి దేవాలయం ఇది..

చిల్లాపురం గ్రామంలోని ఓ ఎత్తైన గుట్టపైన 900 ఏళ్ల క్రితం శ్రీ రామలింగేశ్వర స్వామి వెలిసినట్లు చరిత్ర చెబుతుంది. ఆ గుట్టను రామస్వామి గుట్టగా పిలుస్తారు. ప్రతి కార్తిక పౌర్ణమి రోజున 24 గంటల పాటు తెరిచే ప్రత్యేకమైన ఆలయమిది. ఈనెల 15న కార్తిక పౌర్ణమి నాడు ఆలయం తలుపులు తెరుచుకోనున్నాయి. ఈ జాతరకు ఎలాంటి ప్రచార ఆర్భాటాలు ఉండవు. ఉమ్మడి జిల్లాతోపాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలొచ్చి దర్శించుకుంటారు.

తెల్లవారుజాము నుంచే పూజలు..

తెల్లవారుజామున శివునికి రుద్రాభిషేక పర్వంతో జాతర ప్రారంభమవుతుంది. గుడి పక్కనే పుట్ట వద్ద నాగదేవతకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటారు. మహిళలు ప్రత్యేకంగా 360 ఒత్తులతో దీపాలను వెలిగించి పూజలు చేస్తారు. సాయంత్రం అఖండ దీపారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. పోలీసు బందోబస్తు నడుమ జాతర కొనసాగనుంది.

నడక.. ఆపై వేడుక..!

చిట్యాల, న్యూస్‌టుడే: ఉదయపు నడక ఆరోగ్య సూచికగా చెపుతుంటారు వైద్యులు. ఇటీవలి కాలంలో వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగి చాలా మంది ఉదయపు నడకను అలవాటు చేసుకుంటున్నారు. ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నా వాటిని ఉదయపు నడక ద్వారా నియంత్రణలో ఉంచుకుంటున్నారు. చిట్యాల పురపాలిక పరిధి ముత్యాలమ్మగూడెం కాలనీకి చెందిన కొందరు యువకులు, వయోజనులు కలిసి ఉదయపు నడకను క్రమం తప్పకుండా పదేళ్లుగా కొనసాగిస్తున్నారు. వారు అంతవరకే పరిమితం కాలేదండీ.. ఐదు గురితో ప్రారంభమైన వారు ప్రస్తుతం 21 మందికి చేరుకున్నారు. తమ బృందానికి 'అయ్యప్ప వాకింగ్ బ్యాచ్' అని నామకరణం చేసుకున్నారు. తమ బృంద సభ్యులలో ఎవరివైనా జన్మదిన వేడుకలు, వివాహ వార్షికోత్సవాలు.. ఉంటే మిగిలిన అందరూ వారింటికి వెళ్లి సొంత ఖర్చుతో కేకు కోయించి, శాలువాలు కప్పి సత్కరించి తమ మధ్య హార్థిక బంధాన్ని పెంచుకుంటున్నారు.

చిట్యాల: 'అయ్యప్ప వాకింగ్ బ్యాచ్' బృందం

ఆర్థికంగానూ...

బృందం సభ్యుల చిన్నచిన్న, అత్యవసర ఆర్థిక అవసరాలకు తోడ్పాటుగా నిలవాలనే ఆలోచన కూడా వారికి వచ్చింది. తలా కొంత మొత్తాన్ని పోగుచేసి, రూ.లక్ష జమ చేశారు. ఈ మొత్తాన్ని ఇద్దరు సభ్యులను బాధ్యులుగా ఎంచుకుని వారి వద్ద ఉంచారు. బృందంలోని సభ్యులలో ఎవరికైనా అవసరం వస్తే సమాచారాన్ని ఆ ఇద్దరు సభ్యులకు తెలియచేస్తే, కనీసంగా రూ.10వేలు, గరిష్ఠంగా రూ.50వేల వరకు కనీస వడ్డీ కింద అప్పుగా ఇస్తారు. సదరు మొత్తాన్ని తీసుకున్న సభ్యుడు నెలరోజుల్లో వడ్డీతో పాటు చెల్లించాల్సి ఉంటుంది. ఇది సభ్యుల్లో ధీమాను కలిగిస్తోంది.

చక్కెర స్థాయి నియంత్రణ:

చొల్లేటి రవీంద్రనాథ్, టైలర్

24 ఏళ్ల క్రితం శరీరంలో చక్కెర నిల్వలు అధికంగా ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. అప్పటి నుంచి ఉదయపు నడకను అలవాటు చేసుకున్నాను. 10 ఏళ్లుగా కాలనీలోని ఒక్కొక్కరు సభ్యులుగా జతచేరారు. ఉదయం 5 గంటల నుంచి రెండు గంటల పాటు ప్రధానంగా నడకతో పాటు, ఆసనాలు, ప్రాణాయామం కోసం కేటాయిస్తున్నాను. ప్రస్తుతం చక్కెర నిల్వలు నియంత్రణలో ఉన్నాయి. పదిమందితో కలిసి నడకకు వెళ్లడం ద్వారా వ్యక్తిగతంగా కూడా సలహాలు, సూచనలు లభిస్తాయి. కొత్త విషయాలు తెలుస్తాయి. అందరిమధ్య ఆప్యాయత పెరుగుతుంది.

కుటుంబ సభ్యుల మాదిరిగా..:

బెల్లి సత్తయ్య, వార్డు కౌన్సిలర్

ఉదయపు నడకకు వచ్చే బృందంలోని సభ్యులమంతా ఒక కుటుంబంలా ఉంటాం. మా పాప వివాహ సమయంలో మా బృందం సభ్యులు కుటుంబ సభ్యుల మాదిరిగా వచ్చి చేదోడువాదోడుగా నిలవడం మరిచిపోలేను. ఎవరికి పనిపడినా మిగిలినవాళ్లంతా సహకారాన్ని అందిస్తూ, ఒక ధీమా కల్పిస్తారు. చిన్నచిన్న కార్యక్రమాలకు ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితీగా పెట్టుకున్నాం.

చిన్నమొత్తమే అయినా...

మారగోని రమేశ్, వాహనచోదక శిక్షకుడు.

ఉదయపు నడక బృందంలోని సభ్యుల చిన్నచిన్న అవసరాలకోసం సిద్ధంచేసిన నిధి ఆర్థిక తోడ్పాటును అందిస్తోంది. అవసరాన్ని బట్టి నేను చాలా సార్లు రూ.10వేలు అప్పుగా తీసుకుని సక్రమంగా చెల్లించాను. చూడడానికి చిన్నమొత్తమే అయినా అత్యవసరమైన సమయంలో ఇది ఎంతో ఉపకరిస్తోంది. ఒక క్రమపద్ధతిలో అందిరికీ అవకాశం కల్పిస్తారు. ఇది బృందంపై గౌరవాన్ని పెంచుతోంది.

ఆత్మబంధు అన్నదానం కార్యక్రమం

ఆకలి తీర్చే.. ఆత్మబంధు

గుర్రంపోడు, న్యూస్‌టుడే: ఓ ఇంట్లో అకస్మాత్తుగా మృతి చెందిన కుటుంబసభ్యుడు.. ఇంటిల్లిపాదీ శోకసంద్రంలో మునిగిన సందర్భాలు.. చూడటానికి, పరామర్శకు వచ్చినవారు అంత్యక్రియలు జరిగేంతవరకూ వేచి ఉండాల్సిన బంధుజనం.. గంటల తరబడి వేచిచూసేవారు రోజంతా ఆకలితో ఉండాల్సిన పరిస్థితులు. ఈ నేపథ్యంలో వారి ఆకలి తీర్చటానికి నేనున్నానంటూ 'ఆత్మబంధు' పేరుతో బుసిరెడ్డి ఫౌండేషన్ ముందుకు వచ్చింది.

★ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఏ గ్రామంలోని పేద కుటుంబాల్లో ఎవరు చనిపోయినా అదే రోజు అంత్యక్రియల అనంతరం మధ్యాహ్నం నుంచి సాయంత్రంలోగా వారు కోరిన సమయానికి వందమందికి సరిపడా భోజనం పంపించి ఆకలి తీరుస్తున్నారు. గత 16 నెలలుగా ఈ ఫౌండేషన్ ద్వారా 220 గ్రామాల్లో 620 ఇళ్లలో ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించింది. త్రిపురారం మండల కేంద్రంలో వంటలు చేయించి గంటల వ్యవధిలో ఆటోల్లో ఆహారపదార్థాలు పంపిస్తారు. ప్రతి గ్రామంలో వీరి ఫోన్ నంబరు అందుబాటులో ఉంటుంది. మృతిచెందిన విషయం తెలియగానే ఫౌండేషన్ వారికి సమాచారం అందుతుంటుంది. ఆ సమయానికి ఆహారమూ వారికి అందించేందుకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటారు.

శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాల నిర్వహణకు సిద్ధమైన మండపం

గుట్టలో కార్తిక పౌర్ణమికి ఏర్పాట్లు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని పంచనారసింహ స్వయంభూ క్షేత్రమైన యాదగిరిగుట్ట వైష్ణవ, శైవ ఆరాధ్యులను స్వాగతిస్తోంది. హరి, హరుల దర్శనం కోసం ఆలయాలలో ఏర్పాట్లు చేశారు. కొండపై ఉన్న శివాలయంలో శుక్రవారం సాయంత్రం సామూహిక కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. పంచ నారసింహస్వామి ప్రధానాలయ మహాముఖ మండపంలో ఆకాశ దీపోత్సవానికి ఏర్పాట్లు చేపట్టారు. మధ్యాహ్నం వేళ అన్నకూటమి వేడుక ద్వారా భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేస్తారు.

సామూహిక వ్రతాలు... గుట్ట క్షేత్రంలో కొండ కింద ఆధ్యాత్మిక వాడలోని ప్రత్యేక మండపంలో శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను ఎనిమిది దఫాలుగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేపట్టామని ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. ఉదయం 5:30 గంటల నుంచి ప్రతి రెండు గంటలకు ఒకసారి వ్రత మొక్కు తీర్చుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు.

చిరు సందేశం..!

బాలల దినోత్సవ వేడుకలను మేళ్లచెరువు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం వినూత్నంగా జరుపుకొన్నారు. వివిధ జాతులు, వారి వేషధారణలతో కొందరు బాలికలు ఆకట్టుకోగా, సామాజిక బాధ్యతలను గుర్తుచేస్తూ మరో వేషధారణతో ఇంకొందరు ఆకర్షించారు. కొత్తగా పేపర్లనే డ్రెస్‌లుగా ఇంకొందరు చూపరులను మంత్రముగ్ధుల్ని చేశారు.

- న్యూస్‌టుడే, మేళ్లచెరువు

కమ్మంపాటి అంజయ్య

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అడ్డగూడూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన అడ్డగూడూరు మండల పరిధి చిర్రగూడూరు స్టేజీ సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, స్థానిక ఎస్సై డి.నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. చిర్రగూడూరుకు చెందిన కమ్మంపాటి అంజయ్య (57), అతని భార్య పున్నమ్మలు శాలిగౌరారంలోని తన చిన్న కుమార్తె ఇంటికి శుభకార్యం నిమిత్తం వెళ్లి తిరిగి స్వగ్రామానికి మోపెడ్‌పై సాయంత్రం బయలుదేరారు. వారు చిర్రగూడూరు స్టేజీ సమీపంలోకి చేరగానే ఎదురుగా ఆర్టీసీ బస్సు రావడంతో పక్కకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. అప్పుడే రోడ్‌రోలర్‌ను పక్కకు నిలిపి కిందకు దిగి వస్తున్న డ్రైవర్‌ను ఢీకొట్టి రోడ్డుపై అంజయ్య పడిపోయారు. ఈ ప్రమాదంలో అంజయ్యకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందగా, రోడ్‌రోలర్ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. కాగా పున్నమ్మ త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడింది.

గ్రామస్థుల రాస్తారోకో

ఔటర్‌రింగ్‌రోడ్ నుంచి భద్రాద్రికొత్తగూడెం వరకు చేపట్టిన జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా అక్కడ ఒకవైపు రోడ్‌ను బ్లాక్‌చేసి గుత్తేదారు తారు వేస్తున్నారు. గుత్తేదారు నిర్లక్ష్యంతోనే అంజయ్య మృతి చెందారని ఆరోపిస్తూ గ్రామస్థులు రాస్తారోకో చేపట్టారు. సంఘటనా స్థలానికి ఎస్సై నాగరాజు చేరుకొని గుత్తేదారుతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీనివ్వడంతో వారు ఆందోళన విరమించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

12 మందిని కాపాడిన బీబీనగర్ యువకులు

బీబీనగర్, న్యూస్‌టుడే: పడవపై చెరువులో విహారానికి వెళ్లి ప్రమాదానికి గురైన ఒకే కుటుంబానికి చెందిన 12 మందిని స్థానిక యువకులు కాపాడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. బీబీనగర్ పెద్ద చెరువు వద్దకు ఒకే కుటుంబానికి చెందిన 12 మంది సరదాగా వెళ్లారు. అక్కడ చెరువు ఒడ్డున ఉన్న ఒక పడవలో అందరూ ఎక్కారు. నీటిలో ఉన్న ఆ పడవ గాలివాటుకు చెరువు లోపలికి వెళ్లిపోయింది. భయాందోళనకు గురైన వారంతా కేకలు వేశారు. చెరువు సమీపంలో ఉన్న బీబీనగర్ యువకులు అస్లాం, మల్లేష్, అంజాద్ పరుగెత్తుకెళ్లి నీటిలోకి దూకారు. సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ఒడ్డున ఉన్న వ్యక్తులు ఇదంతా వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ నెల 10న జరిగిన ఘటన దృశ్యాలు సోషల్ మీడియాలో స్థానికంగా వైరల్ అయ్యాయి. సాహసోపేతంగా చెరువులోకి దూకి వారిని కాపాడిన యువకులను అంతా అభినందించారు.

బీబీనగర్ పెద్ద చెరువులో చిక్కుకున్న వారిని ఒడ్డుకు తీసుకొస్తున్న యువకులు

చికెన్ ధరలు

ఫారంరేటు	90-00
రిటైల్	112-00
డ్రెస్డ్	162-00
స్కిన్‌లెస్	185-00

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

సూర్యాపేట న్యాయవిభాగం, న్యూస్‌టుడే: హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు విధించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం కందగట్ల గ్రామానికి చెందిన జెట్టి లింగయ్య (28)పై హత్యానేరం నిరూపణ కావడంతో యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సింగిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కేసు వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు లింగయ్య ఆటో కొనుగోలు నిమిత్తం గుంటూరు జిల్లా కారంపూడి కేంద్రంగా లక్ష్మీగణపతి ఆటో ఫైనాన్స్‌లో అప్పు తీసుకున్నాడు. ఒప్పందం ప్రకారం నెలవారీ వాయిదాలు తిరిగి చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగులు 2017 మే 13న సూర్యాపేటకు వచ్చారు. నిందితుడు లింగయ్య డబ్బు చెల్లించకపోవటంతో ఆటోను స్వాధీనం చేసుకుని స్థానికంగా మెకానిక్ గ్యారేజ్‌లో పెట్టారు. అనంతరం ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగులు ఆతుకూరి నరేష్, వెన్న పూసల శివయ్యలు కారంపూడి తిరిగి వెళ్లేందుకు సిద్ధపడగా మధ్యాహ్నం గం.3.30లకు కొత్తబస్టాండు వద్దగల మమత బార్ ముందు నిందితుడు లింగయ్య అడ్డుపడ్డాడు. గొడవపడి తనతో తెచ్చుకున్న కత్తితో శివయ్యను పొడవగా అతను పారిపోయి గోకుల్ బార్ ముందు కింద పడిపోయాడు. నరేష్ మరొకరి సహాయంతో గాయపడ్డ శివయ్యను మెట్రో హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే చనిపోయాడు. నరేష్ ఫిర్యాదుపై సూర్యాపేట పట్టణ పోలీసులు కేసు నమోదు చేయగా అప్పటి సీఐ మొగిలయ్య నిందితుడు లింగయ్యపై అభియోగపత్రం దాఖలు చేశారు. సాక్షులను విచారించిన న్యాయస్థానం నిందితునిపై హత్యానేరాన్ని నిర్ధారించి జీవిత ఖైదుతోపాటు రూ.ఐదు వందలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. ప్రాసిక్యూషన్ తరపున పి.పి. కొంపెల్లి లింగయ్య కేసు వాదించగా లైజన్ ఆఫీసర్ సురేంద్ర బాబు, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎ.అవిలేష్ ప్రాసిక్యూషన్‌కు సహకరించారు.

శుభకార్యానికొచ్చి.. తిరిగిరాని లోకాలకు

మర్రిగూడ, న్యూస్‌టుడే: కొద్ది గంటల్లో తన స్నేహితురాలి పెళ్లిలో అందరితో ఆనందంగా గడపాల్సిన ఓ యువకుడిని నీటి రూపంలో మృత్యువు కబళించింది. స్నానానికని వెళ్లి ప్రాజెక్ట్ కోసం తవ్విన కాలువలో పడి యువకుడు మృతిచెందిన ఘటన నల్గొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. వరంగల్ పట్టణానికి చెందిన బాలచందర్(24) హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. అక్కడ పరిచయమైన మండలంలోని ఓ గ్రామానికి చెందిన తన స్నేహితురాలి పెళ్లికి మిత్రులతో కలిసి వచ్చాడు. మండల కేంద్రంలో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న కాలువలో స్నానం చేద్దామని స్నేహితులతో కలిసి వెళ్లి ఈత రాక నీటిలో మునిగిపోయాడు. ఆ సమయంలో స్నేహితులు ఎవరు గమనించకపోవడంతో మృతిచెందాడు. అప్పటివరకు ఆడుతూ పాడుతూ తమతో కలిసి ఉన్న స్నేహితుడు విగతజీవిగా మారటంతో తోటి మిత్రులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

EENADU e Classifieds

EDUCATION | PERSONAL CLASSIFIEDS | SPOKEN ENGLISH | LOST | HEALTH & CARE | REAL ESTATE | PLOT FOR SALE | JOBS

నల్గొండలోని VONABIE స్కిల్స్ డెవలప్మెంట్ నందు స్పోకెన్ ఇంగ్లీష్ & స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నవి. వివరాలకు సంప్ర: 83747 51851.

456/2006 నెంబరు గల ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. దొరికినవారు డి.శ్రీను, S/o సోములు, R/o అనుముల, సెల్: 77990 33020 కు తెలుపగలరు.

ఐషర్ ట్రాక్టర్ షోరూం, శ్రీ మల్లికార్జున ఎంటర్‌ప్రైజెస్, మర్రిగూడ బైపాస్, Hyd. రోడ్, నల్లగొండ నందు పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్‌మెన్స్ మరియు మెకానిక్స్ కావలెను. సంప్ర॥ డీలర్: 88868 13939, GM: 79899 91747.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్+ భో॥ Hyd. Ph: 6309020999.

కోఠిలో గల శ్రీ హనుమాన్ సైకాలజీ క్లినిక్‌లో పిల్లల, పెద్దల వివిధ మానసిక సమస్యల పరిష్కారాలకు కౌన్సెలింగ్ సెషన్స్ నడుస్తున్నాయి. సంప్ర: 9848447148.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book Your 5 Lines Classified Advertisement for B/W 355/- COLOUR 440/- (GST 5% Extra) Contact 96528 85838

Gomuki infra @ 42,000/- HMDA ప్రాజెక్ట్ Indp హౌసెస్ & ప్లాట్లు చౌటుప్పల్ టౌన్‌లో MRO ఆఫీసు ప్రక్కన విజయవాడ హైవేకు 300 మీటర్స్. లోన్స్. ✆ 7801083093, 6301296849.

Collection Executives required at Miryalguda, Bhongiri for Bank (DSA). Sal upto 18k. Ph: 8309571362

మిర్చి పంటకు తెగులు పోటు

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: మిరప చేనుకు ప్రస్తుతం కొమ్మ ఎండు తెగులు సోకుతుండటంతో పంటను సాగు చేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. తెగులు సోకినట్లు గుర్తించిన వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే రెండు మూడు రోజుల్లోపే చెట్టు పూర్తిగా ఎండిపోయి నష్టం వాటిల్లే ప్రమాదముంది. మండలంలోని గుమ్మడవెల్లిలో రైతు పంగ యాదయ్య నాలుగు ఎకరాల్లో మిర్చిని సాగు చేస్తున్నారు. చేనుకు ఎండు తెగులు సోకిందని గుర్తించే లోపే కాసిన మిరపకాయలు మురిగిపోతున్నాయని సదరు రైతు వాపోయారు.

★ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 24 వేల ఎకరాల్లో రైతులు మిర్చి పంటను సాగుచేస్తున్నట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. గతేడాది మిర్చి పండించిన రైతులకు ఆశాజనకమైన లాభాలు రావడంతో ఈసారి గతంలో కన్న ఎక్కువ మంది సాగు చేస్తున్నారు. శిలింధ్రాల ద్వారా వచ్చే ఈ తెగులు మొక్క మూడు భాగాలకు.. మొదటగా కొమ్మలపైన, పూత, కాయలపైన వస్తుందని ఈ తెగులును డైబ్యాక్ అనే పేరుతోనూ పిలుస్తారని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. తెగులు సోకిందని గమనించిన వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

మిరప చేనుకు సోకిన కొమ్మ ఎండు తెగులు

ఉమ్మడి జిల్లాలో మిరప సాగు వివరాలు (సుమారు) ఎకరాల్లో...

జిల్లా	సేద్యం చేస్తున్న భూమి
నల్గొండ	14,320
సూర్యాపేట	9,542
యాదాద్రి	92

వెంటనే చర్యలు చేపట్టాలి:

శ్రీధర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి, నల్గొండ

ప్రస్తుతం మిరప చేలకు కొమ్మ ఎండు తెగులు వచ్చే ప్రమాదముంది. తెగులు సోకిందని గమనించిన వెంటనే పూర్తి

నల్గొండ

• నల్గొండ • మునుగోడు • నకిరేకల్

నూతన కార్యవర్గం ఎన్నిక

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ యూనియన్ నల్గొండ జిల్లా నూతన అధ్యక్షుడిగా భీమగాని రణదీవే, కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా గుగులోతు చిన్న సైదానాయక్ ఎన్నిక య్యారు. స్థానిక టీఎన్‌జీవో కార్యాలయంలో గురువారం వసతిగృహ సంక్షేమ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌస్ హమ్మి అధ్యక్షతన, టీఎన్‌జీవోస్ ఎంప్లాయిస్ ఐకాస చైర్మన్ నాగిళ్ల మురళి, కార్యదర్శి శేఖర్‌రెడ్డి సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఎంజీయూలో జూడో జట్ల ఎంపిక

నల్గొండ క్రీడావిభాగం: మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో ఎంజీయూ జూడో జట్టు ఎంపిక నిర్వహించారు. ఎంజీయూ క్రీడల కార్యదర్శి హరీశ్‌కుమార్ మాట్లాడుతూ త్వరలో మధ్యప్రదేశ్‌లో జరిగే సౌత్‌జోన్ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. పీడీలు మురళి, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
80085 52710 (నల్గొండ)
8008574421 (నకిరేకల్)
80085 66199 (మునుగోడు)
80085 74385 (చిట్యాల)

నల్గొండ జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే:

? పట్టణంలోని దేవరకొండ రోడ్డు మల్లికార్జుననగర్‌లో పాత నవీన్ ఐటీఐ వెనుక భాగంలో అంతర్గత మురుగు కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నాం. కాల్వలు నిర్మించాలి. – చిట్టిమల్ల శ్రీనివాస్, నల్గొండ.

✔ స్థానిక కౌన్సిలర్ ప్రతిపాదనల మేరకు నిధులు మంజూరు చేస్తుంది. తర్వాత కాల్వల నిర్మాణ పనులు చేయిస్తాం. –ప్రవీణ్, ఏఈ నల్గొండ పురపాలిక.

బాల్యమే భవిష్యత్తును నిర్దేశిస్తుంది

చిట్యాల, న్యూస్‌టుడే: బాల్యమే ప్రతి మనిషి భవిష్యత్తును నిర్దేశిస్తుందని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పేర్కొన్నారు. వట్టిమర్తి జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు తమ విజ్ఞాన, విహార యాత్రానుభవాలతో రచించిన కథలతో రూపుదిద్దుకున్న 'జర్నీ' పుస్తకావిష్కరణ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో గురువారం జరిగింది. పుస్తకాన్ని ప్రముఖ కథా రచయిత మేరెడ్డి యాదగిరిరెడ్డితో కలిసి నరసింహారెడ్డి ఆవిష్కరించారు. మేరెడ్డి మాట్లాడుతూ వట్టిమర్తి విద్యార్థులు సృజనాత్మకంగా రచనలుగావించారని అభినందించారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రముఖ కవి డాక్టర్ సాగర్ల సత్తయ్య పుస్తకంపై సమీక్షించారు. ప్రధానోపాధ్యాయుడు పందిరి రమేశ్, సంపాదకులు పెరుమాల్ల ఆనంద్, రామకృష్ణ, కూరెళ్ల శ్రీనివాస్, ఉప్పల పద్మ, గోవర్ధన్, శ్రీనివాసరెడ్డి, శేపూరి నరసింహ, సాగర్ల నరేశ్, గోపికృష్ణ, మేడి హరికృష్ణ పాల్గొన్నారు.

చిట్యాల: 'జర్నీ' పుస్తకావిష్కరణ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి

శివాలయంలో అగ్నిప్రమాదం

నకిరేకల్, న్యూస్‌టుడే: నకిరేకల్‌లోని రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో ప్రమాదవశాత్తు గురువారం అగ్నిప్రమాదం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కార్తిక పౌర్ణమి కోసం ఆలయ ఫ్లోరింగ్‌ను రసాయనాలతో శుభ్రం చేస్తున్నారు. ఆలయంలో పనిచేస్తున్న ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అర్చకుడు దీక్షిత్ అభిషేక్ దోవతీ వెలుగుతున్న దీపానికి తాకడంతో మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఆయన చేతులు, కాళ్లు స్వల్పంగా కాలడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని సీఐ రాజశేఖర్ తెలిపారు.

బోనస్ చెల్లింపులో వివక్ష వద్దు

చిట్యాల, న్యూస్‌టుడే: సన్నరకం ధాన్యానికే రూ.500 బోనస్‌గా చెల్లిస్తామంటున్న ప్రభుత్వం.. తమ నిర్ణయాన్ని సమీక్షించుకుని, అన్నిరకాల ధాన్యానికి వర్తింపజేయాలని సీపీఎం కేంద్రకమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. ఉరుమడ్లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తమ పార్టీ నాయకులతో కలిసి గురువారం సందర్శించారు. ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, ఐత రాజు నరసింహ, మండలాధ్యక్షుడు రాములు, బెలిజ మల్లయ్య ఉన్నారు.

డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

చిట్యాల, న్యూస్‌టుడే: వట్టిమర్తిలోని ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌ను డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది సకాలంలో విధులకు హాజరవుతున్నారా? ప్రజల అవసరాల మేరకు ఔషధాలనిల్వ ఉందా? సక్రమంగా రోగులకు అందజేస్తున్నారా? కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా? వంటి అంశాలను పరిశీలించారు. రోగులకు కార్యాలయ పనివేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. వైద్యాధికారులు డాక్టర్ ఈసం వెంకటేశం, డాక్టర్ సత్యనరేశ్ ఉన్నారు.

ఆర్డీవో...

మునుగోడు, న్యూస్‌టుడే: మండలంలోని మూడు సీసీఐ కొనుగోలు కేంద్రాలను చండూరు ఆర్డీవో శ్రీదేవి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు ప్రక్రియ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈనెల 15 నుంచి 17 వరకు సెలవులు ప్రకటించడంతో పత్తి కొనుగోలు జరగదని ముందస్తుగా రైతులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టకుండా కొనుగోలు చేయాలని, దళారులు పత్తిని కొనుగోలు చేసినట్లు మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

అయ్యప్ప ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

నల్గొండ కల్చరల్, న్యూస్‌టుడే: స్థానిక రామగిరిలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కమిటీ సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కొలనుపాక రవికుమార్, బోయినపల్లి లక్ష్మణ్‌గౌడ్, కోశాధికారిగా బూరుగుల బాలమల్లయ్య, ఉపాధ్యక్షులుగా బండ వెంకటేశ్వర్లు, బొడ్డు శంకర్, సహాయ కార్యదర్శులుగా కలగోని కొండల్, అల్లి వేణుయాదవ్, కార్యవర్గ సభ్యులుగా తాత లక్ష్మీనాథ్, మేడం విశ్వప్రసాద్, కోరెళ్ల వెంకటేశ్వర్లు, విఘ్నేశ్వర్‌రెడ్డి, రాచకొండ చందు, భిక్షం, నోముల శ్యాం, అశోక్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరుకు సిద్ధం

నాంపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ 8వ మహాసభను ప్రారంభించి మాట్లాడారు. డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో జరగనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, యాదయ్య, రమణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నెహ్రూ జయంతి

నల్గొండ జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం స్థానిక గడియారం కేంద్రంలోని నెహ్రూ విగ్రహానికి పుర చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పుర వైస్ చైర్మన్ రమేష్‌గౌడ్, సమద్, రమేష్ పాల్గొన్నారు.

కథల పోటీలో రాష్ట్రస్థాయి బహుమతి

చిట్యాల, న్యూస్‌టుడే: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కథల పోటీలలో చిట్యాల మండలం గుండ్రాంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని సీమ హన్నిక కన్సోలేషన్ బహుమతిని గెలుచుకుంది. హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో గురువారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల చేతుల మీదుగా బహుమతి అందుకున్నారని ప్రధానోపాధ్యాయుడు మసరం శ్రీనివాస్ పేర్కొన్నారు.

లేఖ్య పుంజాల నుంచి బహుమతి అందుకుంటున్న సీమ హన్నిక

నకిరేకల్: నకిరేకల్ మండలం తాటికల్ జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఆకిటి ఆశ్రిత ప్రతిభ చూపారని ఆ పాఠశాల హెచ్ఎం, ఎంఈవో ఎం. నాగయ్య తెలిపారు. ఆశ్రిత రచించిన 'నేను డాక్టర్ నవ్వుతా' అనే కథ రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతికి ఎంపికైందన్నారు. ఆచార్య పుంజాల అలేఖ్య, కవి అందెశ్రీ బహుమతి అందజేశారని ఎంఈవో వివరించారు. ఆశ్రితను గైడ్ టీచర్ సాగర్ల సత్తయ్య, ఉపాధ్యాయులు పి. వెంకన్న, తిరుమలయ్య, ఎం.హరీశ్‌చంద్ర, రాములు, ఎన్.వెంకటరెడ్డి, ఎల్. కోటయ్య అభినందించారన్నారు.

అందెశ్రీ, అలేఖ్య చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విద్యార్థిని ఆశ్రిత

భాష రాక.. బాధలు చెప్పుకోలేక

రామలింగాలగూడ సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రంలో అధికారులు వెనక్కి పంపించిన పత్తిని ఎండలో ఆరబెట్టుకుంటున్న రైతులు

తిప్పర్తి, న్యూస్‌టుడే: నల్గొండ నియోజకవర్గ పరిధిలో మండలంలోని రామలింగాలగూడ గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడకి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలతో పాటు చుట్టు పక్కల గ్రామస్థులు పత్తిని విక్రయించేందుకు వస్తున్నారు. నిర్వాహకులు తేమశాతం ఎక్కువగా ఉందని.. నాసిరకంగా ఉందంటూ తమను వెనక్కి పంపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రంలో మహారాష్ట్ర నుంచి వచ్చిన అధికారులకు తెలుగు భాష రాదు. దీంతో రైతులు వారి బాధను స్వయంగా చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడుతోంది. వాళ్లు ఏమంటున్నారో అర్థంకాక సతమతమవుతున్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద పత్తి ట్రాక్టర్‌లు బారులు తీరుతున్నాయి.

❖ ఈ విషయమై సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం సీపీవో గజానన్ పాండేను వివరణ కోరగా బాగా లేని పత్తిని తీసుకోవడం లేదని.. నిబంధనల ప్రకారం తేమశాతం 12 వస్తేనే కొనుగోలు చేస్తున్నామని వివరించారు. రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని వివరణ ఇచ్చారు.

నల్గొండ నియోజకవర్గ పరిధిలో పత్తి సాగు వివరాలు

మండలం	ఎకరాలు
నల్గొండ	17,250
తిప్పర్తి	5100
కనగల్	7500

కాంటాపెట్టి వెనక్కి పంపించారు

యాట సాయికిరణ్‌రెడ్డి

మాది నల్గొండ పరిధిలోని పానగల్ గ్రామం. ఈనెల 11న రామలింగాలగూడ గ్రామంలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రానికి 23 క్వింటాళ్ల పత్తిని తీసుకొచ్చాను. మరుసటి రోజు తేమ శాతం 11 రావడంతో కాంటా వేశారు. పత్తిని మిల్లులో దించుతుండగా సీపీవో గజానన్‌పాండే పత్తి బాగా లేదని అభ్యంతరం చెప్పారు. దించిన పత్తినంతా తిరిగి ట్రాక్టర్‌లోకి ఎక్కించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పత్తి రైతులకు న్యాయం చేయాలి.

పడిగాపులు కాస్తున్నాం: దొడ్డేని జానయ్య

నాది తిప్పర్తి మండలం, జంగారెడ్డిగూడ గ్రామం. సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రానికి 25 క్వింటాళ్ల పత్తిని తీసుకొచ్చాను. మహారాష్ట్ర నుంచి వచ్చిన సీపీవో అధికారులకు తెలుగు భాష రాకపోవడంతో రైతుల బాధ చెప్పుకోలేని పరిస్థితి ఉంది. రెండు రోజులుగా మిల్లు వద్దే పడిగాపులు కాస్తున్నాం. తేమ శాతం 16 వచ్చింది అంటూ ఖరీదు చేయడానికి నిరాకరిస్తున్నారు. ప్రభుత్వ కనీస మద్దతు ధర కూడా చెల్లించడం లేదు.

పొలం పనుల్లో...

ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం సాయంత్రం.. కాస్త విరామం దొరకడంతో స్థానిక శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో పొలం పనులు నిర్వహించారు. యాసంగి వరి సాగుకోసం మడిలో ఎరువులను వెదజల్లే పనులు నిర్వహించారు. –నకిరేకల్, న్యూస్‌టుడే:

సినిమాలు

నల్గొండ కల్చరల్, నకిరేకల్

నటరాజ్: మట్కా, **వెంకటేశ్వర:** కంగువ, **తిరుమల:** అమరన్,
నకిరేకల్: **రామకృష్ణ** - అమరన్, **వెంకటేశ్వర** - 'క'

యల్లారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి

ప్రపంచం ఎర్రజెండా వైపు చూస్తోంది: సీపీఎం

నార్కట్‌పల్లి గ్రామీణం న్యూస్‌టుడే: ప్రపంచం ఎర్రజెండా వైపు చూస్తోందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. నార్కట్‌పల్లి మండలంలోని యల్లారెడ్డిగూడెంలో ఇమామ్‌ఖాన్ నగర్, రాచమల్ల రామచంద్రం, గట్టిగుండ్ల రాములు భవన ప్రాంగణంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, యాదయ్య అధ్యక్షతన గురువారం ఎనిమిదో మండల మహాసభ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు రామోజు వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేశారు. పదేళ్లుగా పరిపాలిస్తున్న భాజపా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో విఫలమైందని వీరారెడ్డి ఆరోపించారు. పెద్దులు, బయన్న, శంకర్, శ్రవణ్, రవి, కంఠమహేశ్వర్, నన్నేసాహెబ్ పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

నకిరేకల్, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన తేమ శాతం వచ్చినా రైతులను ఇబ్బందులకు గురిచేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మండలంలోని తాటికల్, చందుపట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తనిఖీ చేసి మాట్లాడారు. తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే పాసింగ్ చేసి మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. డీఎస్‌వో వి.వెంకటేశ్వర్లు, డీఎం సీఎస్ హరీశ్, తహసీల్దారు ఎస్.కె. జమీరోద్దీన్, డీటీసీఎస్ ఆర్.జ్యోతి పాల్గొన్నారు.

నీలగిరి: గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని.. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఉత్సవాల సందర్భంగా గురువారం స్థానిక జిల్లా గ్రంథాలయం భవనంపై జాతీయ జెండా ఎగురవేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సంస్థ కార్యదర్శి బాలమ్మ, వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్గొండ సంక్షేమం: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కృషిచేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. కలెక్టరేట్‌లో గురువారం సాయంత్రం వైద్యఆరోగ్యశాఖాధికారులతో సమీక్షించారు. నల్గొండలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు, ఏరియా ఆసుపత్రులు, పీహెచ్‌సీలు, ఇమ్యునైజేషన్ అంశాలపై సమీక్షించారు. డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్ఎస్ మాతృనాయక్, ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ డా.శ్రీవాణి, డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

చిట్యాల: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ప్రజలు అపోహపడాల్సిన అవసరం లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. చిట్యాల పురపరిధిలో చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను 4, 10వార్డులలో ఎన్యుమరేటర్ బ్లాక్‌వారీగా మూడు ఇళ్లల్లో పరిశీలించారు. సర్వే చేస్తున్న తీరును కమిషనర్ పి.వీరేందర్, తహసీల్దారు కృష్ణానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు.

వ్యవసాయరంగ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

కేతేపల్లిలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, నాయకులు.

కేతేపల్లి, న్యూస్‌టుడే: ఎనభైశాతం మంది ప్రజలు ఆధారపడి బతుకుతున్న వ్యవసాయరంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పారు. సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక ప్రాథమిక సహకార పరపతి సంఘంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గార్లపాటి సుధీర్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోట మల్లికార్జునరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, బొజ్జ సుందర్, ఎం.వెంకట్రాంరెడ్డి, జె.వెంకటనర్సయ్య, కె.పుల్లయ్య, జి.వెంకన్న పాల్గొన్నారు.

నల్గొండలో.. నల్గొండ గ్రామీణం: నల్గొండలోని పీఏసీఎస్ ఆవరణలో గురువారం సహకార వారోత్సవాల సందర్భంగా సంఘం చైర్మన్ నాగరత్నం రాజు జెండాను ఆవిష్కరించారు. సంఘం వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, డైరెక్టర్లు హాశం, వెంకన్న, సీఈవో అనంతరెడ్డి పాల్గొన్నారు.

చెస్ ఛాంపియన్ బాషిక్ ఇమ్రోజ్

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అండర్-19 బాలుర చెస్ ఛాంపియన్‌గా నల్గొండలోని గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థి బాషిక్ ఇమ్రోజ్ నిలిచాడు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ కళాశాలలో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు జరిగాయి. బాషిక్ ఇమ్రోజ్ ఐదు రౌండ్లలో 45 పాయింట్లు సాధించి విజయకేతనం ఎగురవేసి.. ఈనెల 19 నుంచి పశ్చిమబెంగాల్‌లో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. సూర్యాపేట జిల్లా వాగ్దేవి కళాశాలకు చెందిన అమర్నాథ్ నాలుగో స్థానం పొంది జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. వీరి ఎంపికపై జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి కొసనం కరుణాకర్‌రెడ్డి, చెస్ కోచ్ మట్టయ్య, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఇందిరలు హర్షం వ్యక్తం చేశారు.



బాషిక్ ఇమ్రోజ్‌కు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న నిర్వాహకులు

బాలలు.. వెలుగు దివ్వెలు

బాలల దినోత్సవాన్ని జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు. ఆయా పాఠశాలలో నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నకిరేకల్‌లో ప్రతిభ చూపిన బాలికలకు వాసవీ కవుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.

–న్యూస్‌టుడే, బృందం

సన్‌షైన్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన తినుబండారాలు

నకిరేకల్‌లో బహుమతులు అందజేస్తున్న వాసవీ కవుల్స్ క్లబ్ అధ్యక్షుడు నరేందర్

నల్గొండ: డాన్‌బాస్కో అకాడమీలో..

నల్గొండ: పద్మానగర్‌లోని ఎంకేవీ పాఠశాలలో

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు బంద్

చండూరు: చండూరు మార్కెట్ యార్డు పరిధిలోని చండూరు, మునుగోడు మండలాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఈనెల 15 నుంచి 17 వరకు బంద్ చేయనున్నట్లు మార్కెట్ కార్యదర్శి కత్తుల రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15న గురునానక్ జయంతి, 16, 17 సాధారణ సెలవులు కావడంతో కొనుగోళ్లు నిలిపివేసినట్లు పేర్కొన్నారు.

ఎంపీటీసీ మాజీ సభ్యుడి మృతి

నకిరేకల్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నకిరేకల్ ఎంపీటీసీ మాజీ సభ్యుడు **పెండెం వెంకయ్య**(85) అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. ఆయన మృతి పట్ల పుర ఫైర్‌పర్సన్ చౌగోని రజిత, కౌన్సిలర్ యాసారపు లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, వై. వెంకన్న, కొండ వెంకన్నలు సంతాపం తెలిపారు.

క్లోరల్ హైడ్రేట్ పట్టివేత

నల్గొండ నేరవిభాగం, న్యూస్‌టుడే: కల్తీ కల్లు తయారీలో వాడే మత్తు పదార్థం క్లోరల్ హైడ్రేట్(30 కిలోలను) స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ సంతోశ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో గురువారం ఆయన వివరాలు వెల్లడించారు. నకిరేకల్ మండలం గుడివాడకు చెందిన గోపి కొంతకాలంగా మహారాష్ట్ర నుంచి క్లోరల్ హైడ్రేట్‌ను దిగుమతి చేసుకుని ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. మోతె మండలం సిరికొండకు చెందిన నరేశ్, వెంకటేశ్‌లు గురువారం అతని వద్ద 30 కిలోలను కొనుగోలు చేసి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు నకిరేకల్‌లో ఇద్దరిని, గుడివాడలో గోపిని అదుపులోకి తీసుకున్నారు. ద్విచక్రవాహనం, మూడు చరవాణులు, క్లోరల్ హైడ్రేట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆబ్కారీ సీఐ శ్రీనివాస్, ఎస్సై మల్లేశ్, శేఖర్‌రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మర్రిగూడ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు డీఆర్‌డీవో నవీన్, జిల్లా విజిలెన్స్ ఆడిట్ అధికారి వేణుగోపాల్‌రావు హెచ్చరించారు. 13వ విడత ఉపాధి హామీ పనులపై గురువారం ఈజీఎస్ భవనం ఎదుట నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమానికి వారు హాజరయ్యారు. పలు గ్రామాల్లో ఆదివారాల్లో పని చేసినట్టు ఉండటంతో ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అవీ ఇవీ

ఉపకార వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ .. నకిరేకల్: పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16న చేపట్టే కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రచార కరపత్రాలను నకిరేకల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్.శివకుమార్, జె.మల్లికార్జున్, సతీశ్, పృథ్వీరాజ్, వెంకన్న, సైదులు, యాదగిరి పాల్గొన్నారు.

నిరసన.. కేతేపల్లి: వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఇతర ఉద్యోగులపై ఇటీవల జరిగిన దాడిని నిరసిస్తూ కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాపోలు పరమేష్, ప్రధానోపాధ్యాయుడు కె.భిక్షమయ్య శివయ్య, జి.వెంకటేశ్వర్లు, శ్రీధర్, రమేష్, శేఖర్, నాగయ్య, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నీటిశుద్ధి యంత్రం బహూకరణ.. తిప్పర్తి: మండలంలోని సిలార్మియాగూడ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన డొకూరి సుజాత, కొండల్‌రెడ్డి దంపతులు నీటిశుద్ధియంత్రాన్ని బహూకరించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, ఎంఈవో నరసింహా నాయక్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్నేహితుని యాదిలో... నకిరేకల్: నకిరేకల్ ఏవీఎం పాఠశాల 1993 పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ బాల్య స్నేహితుని కూతురు వివాహానికి సాయం అందజేశారు. కోలా కృష్ణ ఇరవై ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చె

మిర్యాలగూడ

• మిర్యాలగూడ • నాగార్జునసాగర్ • దేవరకొండ

శివాలయం అభివృద్ధికి కృషి చేస్తా: జైవీర్‌రెడ్డి

హాలియా, న్యూస్‌టుడే: మండలంలోని పేరూరు గ్రామంలో కాకతీయుల కాలంలో నిర్మించిన పురాతన స్వయంభూ శ్రీసోమేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయం అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఛైర్మన్ రిక్కల కొండా రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్‌యాదవ్, మల్‌రెడ్డి భానుచందర్‌రెడ్డి, కాకునూరి శ్రీనివాస్‌గౌడ్, యడవల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ, న్యూస్‌టుడే:

? దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్‌లో మిషన్ భగీరథ పైప్ తరచూ లీకేజీ అవుతోంది. దీంతో నీరు కలుషితమవుతోంది. లీకేజీని అరికట్టాలి. – ఎన్.రఘు, దేవరకొండ

✔ పరిశీలించి సంబంధిత సిబ్బందికి సూచించి సరిచేస్తాం. – రాజు, పురపాలిక ఏఈ

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) 77994 92939, 99121 74975, 98487 81656

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే:

? పట్టణంలోని సాగర్ రహదారిలో వీధి దీపాలు వెలగక పోవడంతో అనేక అవస్థలు పడుతున్నాం: – వెంకన్న, మిర్యాలగూడ.

✔ వీధి దీపాల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం: – బాలు నాయక్, ఎన్‌హెచ్ డీఈ, మిర్యాలగూడ.

'నాసిరకం చేప పిల్లలతో నష్టం'

అడవిదేవులపల్లి శివారు టెయిల్‌పాండ్ వద్ద నదిలో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

అడవిదేవులపల్లి, న్యూస్‌టుడే: 'ఇంత చిన్న చేపపిల్లలు దేనికి? కప్పలు పాముల ఆహారం కోసం ఇస్తున్నారా? నాసిరకం విత్తనాలు చెరువులు, నదుల్లో బతుకుతాయా? కాంట్రాక్టర్లకు కాసులు కురిపించడానికి తప్ప మత్స్యకారుల శ్రేయస్సు కోసం కాదు' అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మత్స్యశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్ర శివారులోని టెయిల్‌పాండ్ వద్ద చేపపిల్లను కృష్ణానదిలో వదిలేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్‌ఆర్ వచ్చారు. మండల పరిధిలోని చెరువులు, నదిలో వదిలేందుకు 12 లక్షల చేపపిల్లలను లక్ష్యంగా నిర్ణయించగా గురువారం ఐదు లారీల్లో సుమారు 5 లక్షల చేపపిల్లలను వదిలేందుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేశారు. టెయిల్‌పాండ్ వద్ద నదిలో చేపపిల్లలను ఎమ్మెల్యే బీఎల్‌ఆర్ వదిలే క్రమంలో చేపపిల్లల్లో నాణ్యతలేదని గ్రహించి వాటిని నదిలో వదలకుండా నిలిపివేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ చేపపిల్లల్లో నాణ్యత లేదని, చిన్నగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉండేందుకు చేపపిల్లలను విడుదల చేసే కార్యక్రమం నిర్వహిస్తుంటే అధికారులు ఇలా చేయడం సరికాదన్నారు. ఇది రైతు ప్రభుత్వమని, అధికారులు ఇలా నిర్లక్ష్యంగా లబ్ధిదారులకు నష్టం జరిగేలా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. చేపపిల్లలను తిరిగి పంపించి, నాణ్యమైన చేపపిల్లలను తెప్పించి మరో రోజు కార్యక్రమం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు స్కైలాబ్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, డీఎఫ్‌వో చరిత, మత్స్యశాఖ అధికారుల, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

అధిక సాంద్రత పద్ధతి సాగుపై అవగాహన

పెద్దవూర, న్యూస్‌టుడే: అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపైన చిన్నగూడెం గ్రామంలో గురువారం కృషివిజ్ఞాన కేంద్రం, కంపసాగర్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు.

మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త ఏడీఆర్ డాక్టర్ ఎం.వెంకటయ్య

రైతులు ఏ విధంగా చీడ పీడలను నియంత్రించుకోవచ్చు అనే విషయంపై ప్రత్యక్షంగా గులాబీ రంగు కాయ తొలుచు పురుగు, వేరుకుళ్లు తెగులుపై శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ డాక్టర్ ఎం.వెంకటయ్య, డాక్టర్ జె.వీరన్న, డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు, డాక్టర్ ఎస్. ఓంప్రకాష్, ఉద్యోగులు తదితరులున్నారు.

వందేళ్ల ఉత్సవాలను జయప్రదం చేయండి

మిర్యాలగూడలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా నాయకుడు బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా డిసెంబరు 30న నల్గొండలో నిర్వహించనున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి.. జయప్రదం చేయాలని పార్టీ జిల్లా నాయకుడు బంటు వెంకటేశ్వర్లు కోరారు. గురువారం మిర్యాలగూడలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ ఉద్యమాల ద్వారానే పేదలకు అనేక సంక్షేమ పథకాలు ఆవిర్భవించాయన్నారు. కార్యక్రమంలో కనకయ్య, సయీద్, లింగానాయక్, యాదగిరి, వెంకన్న, దుర్గమ్మ, షమీం, పద్మ, శాంతమ్మ, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

పెద్దఅడిశర్లపల్లి, న్యూస్‌టుడే: ఉమ్మడి పీఏపల్లి మండల ఆదర్శ రైతుల సంక్షేమ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అంగడిపేటస్టేజీ వద్ద నిర్వహించిన సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడిగా యర్ర యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా లోకసాని రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.కుషలయ్య, జె.అంజయ్య, కె.కృష్ణయ్య, సహాయ కార్యదర్శులుగా ఆర్.శ్రీను, ఎన్.వెంకటేశ్వర్లు, ఎం.రవిందర్, కోశాధికారిగా ఎస్.సాయన్న, కమిటీ సభ్యులుగా ఆర్.వాలు, వి.జగన్‌మోహన్‌రెడ్డి, ఎం.చంద్రయ్య, ఆర్.శ్రవణ్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ.. ఆదర్శ రైతుల సంక్షేమానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానన్నారు.

గోడ పత్రికల ఆవిష్కరణ

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 23న నల్గొండలో నిర్వహించనున్న మాల ఉద్యోగస్థుల ఆత్మీయ సమ్మేళన గోడ పత్రికలను గురువారం మిర్యాలగూడలో ఆవిష్కరించారు.

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రవి, ముండ్లగిరి కాంతయ్య మాట్లాడుతూ..మాలలు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాడ్గుల శ్రీనివాస్, గాజుల పున్నమ్మ, కోడిరెక్క శౌరి, నగేష్, జోసెఫ్, దినేష్, ధనమ్మ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం సరికాదు

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణంలో తొలి తెలుగు కవయిత్రి మొల్ల విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం సరికాదని శాలివాహన సంఘం దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు తోటపల్లి కిరణ్ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. విగ్రహ ఏర్పాటుకు అన్ని పార్టీలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. సంఘం మండల కన్వీనర్ ఏరుకొండ రాము, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి జంగయ్య, తోటపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి శంకర్, ముత్యాలు, రమేష్, తోటపల్లి శ్రీను, బాలకృష్ణ, సైదులు పాల్గొన్నారు.

సినిమాలు — మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే

రాఘవ: అమరన్, **వెంకటేశ్వర:** కంగువా, **శ్రీనివాస:** మట్కా, **విట్రోస్:** అమరన్, క, లక్కీ భాస్కర్, మట్కా, కంగువా

బడుల్లో బాలల సందడి

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులు దేశ నాయకుల, దేవతల వేషధారణలో అలరించారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా ఉపాధ్యాయుల పాత్రలను పోషించి తొటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలు చోట్ల ఎమ్మెల్యేలు పాల్గొని మాట్లాడారు. –న్యూస్‌టుడే, బృందం

మిర్యాలగూడలో ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో చిన్నారి

మిర్యాలగూడలో అల్లూరి సీతారామరాజు వేషధారణలో...

త్రిపురారం: ఆల్వా పాఠశాల విద్యార్థి

మిర్యాలగూడ అభ్యాస్ ప్రాథమిక పాఠశాలలో..

కొండమల్లేపల్లి: ఎస్‌కేఎస్ పాఠశాలలో...

అడవిదేవులపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

హాలియా: టైం స్కూల్ విద్యార్థులు

హాలియా కృష్ణవేణి పాఠశాల్లో వివిధ జాతీయ నాయకుల వేషధారణలో...

మిర్యాలగూడలోని పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

హాలియా న్యూకిడ్స్ పాఠశాలలో...

చింతపల్లి: కుర్మపల్లిలో..

దేవరకొండలో...

మిర్యాలగూడ మండలం జప్తీవీ రప్పగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

మిర్యాలగూడ సెయింట్ జాన్స్ పాఠశాలలో..

మిల్లర్లు మద్దతు ధర చెల్లించాలి: ఎమ్మెల్యే

హాలియా, న్యూస్‌టుడే: ధాన్యానికి మిల్లర్లు మద్దతు ధర చెల్లించాలని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మండలంలోని పాలెం వద్ద వజ్రతేజ రైస్ ఇండస్ట్రీస్‌ని ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తేమ, తాలు ఎక్కువ వస్తుందని ధర తగ్గిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, రైతులకు న్యాయం చేయాలన్నారు. నియోజకవర్గంలో పండించిన పంటకు మద్దతు ధర అందకుంటే రైతులు నేరుగా తనను కలవొచ్చని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి, చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, మిల్లర్స్ చిట్టిపోలు యాదగిరి, రమేష్, వెంకటేశ్వర్లు, యశ్వంత్ పాల్గొన్నారు.

రైస్ ఇండస్ట్రీ నిర్వాహకులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

చింతపల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి సన్నిధానంలో పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. భక్తిభావంతోపాటు దేశసేవ చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. కార్తిక మాసంలో అయ్యప్ప, శివ, హన్‌మాన్ స్వాములు 41 రోజులపాటు భక్తిశ్రద్ధలతో కఠినమైన దీక్షలు చేస్తారన్నారు. గురుస్వాములు నర్సింహ్మా, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, కోటేష్, ఎం.సాయికిరణ్, వంశీ, శివ, అంజయ్య, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం

వేములపల్లి న్యూస్‌టుడే: ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించబోయే సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆవరణలో పీఏసీఎస్ ఛైర్మన్ జడ రాములుయాదవ్ సహకార సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పొందాలన్నారు. వైస్ ఛైర్మన్ పద్మ, డైరెక్టర్లు శంకర్‌రెడ్డి, సాంబమూర్తి, లక్ష్మప్రకాష్, సీఈవో రవీందర్‌రావు, యాకోబు, శేఖర్, యాదగిరి, గిరి పాల్గొన్నారు.

త్రిపురారం , న్యూస్‌టుడే : సహకార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం మండలంలోని పెద్దదేవులపల్లి, త్రిపురారం సహకార సంఘాల్లో జెండా ఎగుర వేశారు. సంఘాల సీఈవోలు గోవర్ధన్, నర్సయ్య మాట్లాడుతూ రైతుల అభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర ఎంతో ఉందన్నారు. త్రిపురారం సహకార సంఘం ఛైర్మన్ జయరాంనాయక్, పెద్దదేవులపల్లి సంఘం వైస్ ఛైర్మన్ గుండెబోయిన వెంకన్న, డైరక్టర్లు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాల్లో జెండా ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ ఛైర్మన్ రాములు యాదవ్

భాజపాతోనే అభివృద్ధి సాధ్యం

చింతపల్లి, న్యూస్‌టుడే: భాజపాతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అన్నారు. గురువారం మండలంలోని చింతపల్లి, ఘడియగౌరారం గ్రామాల్లో ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో గత ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి మోదీ నాయకత్వంలో సాధ్యమైందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు శివర్ల రమేష్‌యాదవ్, జిల్లా నాయకుడు వెన్నం శేఖర్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బీమేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: ఘడియగౌరారంలో సభ్యత్వ నమోదులో చెనమోని రాములు

ముమ్మరంగా కుటుంబసర్వే

దేవరకొండ, న్యూస్‌టుడే: పకడ్బందీగా సర్వే నిర్వహించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఆయన స్వగ్రామం సూర్యతండాలో ఇంటింటి కుల గణన సర్వేలో పాల్గొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం నిలబెట్టుకుంటూ వస్తుందని అందులో భాగంగానే సర్వే చేపట్టామన్నారు. ఆర్డీవో రమణారెడ్డి, ఎంపీడీవో డానియల్, ఏఈ శంకర్, సిబ్బంది శ్రీరాం, ప్రవీణ్, నాయకులు నారాయణ, గోపాల్ ఉన్నారు

దేవరకొండ: సూర్యతండాలో నిర్వహిస్తున్న సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

మిర్యాలగూడ పట్టణం: మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను కుల సర్వే బృంద సభ్యులైన పరిశ్రమల శాఖ జీఎం కోటేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారి రవిచంద్ర గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేలో ఎటువంటి తప్పులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు పాటించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. వారి వెంట పుర కమిషనర్ ఎండీ యూసుఫ్ అలీ, టీపీవో అంజయ్య, సైదులు, సురేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో సర్వే పత్రాలు పరిశీలిస్తున్న పుర అధ్యక్షుడు తిరునగరు భార్గవ్

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపల్ పరిధిలో కుటుంబసర్వే ముమ్మరంగా సాగుతుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీను మాట్లాడుతూ 6వ తేదీ నుంచి ప్రారంభమైన కుటుంబ సర్వే గురువారం నాటికి 58 శాతం పూరైందన్నారు. మున్సిపల్ పరిధిలోని 12వార్డుల్లోని మొత్తం 4,520 నివాసగృహాలు ఉండగా అందులో 2,500 నివాసగృహాల సర్వే పూరైనట్లు తెలిపారు. గురువారం నిర్వహించిన సర్వేలో నందికొండ మున్సిపల్ ఛైర్ పర్సన్ అన్నపూర్ణ వివరాలను సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

చింతపల్లి: గ్రామాల్లో చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే గురువారం కొనసాగింది. గ్రామాలకు కేటాయించిన గణకులు ఇంటింటికి తిరిగి కుటుంబాలకు చెందిన ఆర్థిక, రాజకీయ, కుల వివరాలను సేకరించారు.

మిర్యాలగూడ: సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని పుర అధ్యక్షుడు తిరునగరు భార్గవ్ అన్నారు. గురువారం మిర్యాలగూడలోని తన నివాసానికి వచ్చిన సర్వే సిబ్బందికి తన వివరాలు తెలిపి సర్వే పత్రాలను పూర్తి చేసి మాట్లాడారు. ప్రజలు అడిగిన సందేహాలను ఓపికతో నివృత్తి చేయాలని సూచించారు.

నిధులు పెంచాలని వినతి

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనానికి గాను నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో మాట్లాడారు. చాలీచాలని నిధులతో నాణ్యత లోపిస్తుందని, దీంతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండల విద్యాధికారి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్తిక్, వంశికృష్ణ, రాజేష్, మనోహర్, మంజుల, స్వాతి, రేణుక తదితరులున్నారు.

పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

పోలీస్‌స్టేషన్‌లో దస్త్రాలను పరిశీలిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

తిరుమలగిరి సాగర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ రాజశేఖర్‌రాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని కేసు వివరాలను అడిగి తెలుసుకుని దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెక్నికల్ అసిస్టెంట్ సస్పెన్షన్

చందంపేట, న్యూస్‌టుడే: విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణయ్యను పీడీ శేఖర్‌రెడ్డి సస్పెండ్ చేసినట్లు గురువారం ఉత్తర్వులు జారీ చేశారని ఏపీవో వరలక్ష్మి తెలిపారు. 2024-25లో చేయాల్సిన పనులను గుర్తించి, అంచనా వ్యయం నివేదికను ఈనెల 30 వరకు సమర్పించాల్సి ఉండగా, ఇటీవల నిర్వహించిన సమావేశానికి రాకపోవటంతో బాధ్యుడిగా చేస్తూ సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు బంద్

చింతపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 15న కార్తిక పౌర్ణమి సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉండటంతో సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు సీసీఐ కేంద్రాల ఇన్‌ఛార్జి వేణుగోపాల్ తెలిపారు. తిరిగి ఈనెల 18న కొనుగోలు కేంద్రాలకు రైతులు పత్తిని తీసుకురావాలని కోరారు.

నేడు డయల్ యువర్ డీఎం

మిర్యాలగూడ పట్టణం,న్యూస్‌టుడే: మిర్యాలగూడ ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యలు, సలహాల స్వీకరణకు ఈ నెల 15న మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ రామ్మోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు 99592 26308 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలు, సలహాలు తెలపవచ్చని పేర్కొన్నారు.

కరాటేతో మహిళలకు రక్షణ

నిడమనూరు, న్యూస్‌టుడే: కరాటే నేర్చుకోవడంతోటే మహిళలకు స్వీయరక్షణ అని, జీసీడీవో పెండ్యాల సరిత అన్నారు. నిడమనూరు కస్తూర్బా పాఠశాల్లో రాణిలక్ష్మీబాయ్ ఆత్మరక్షణ ప్రశిక్షణ్ కార్యక్రమంలో భాగంగా కరాటే శిక్షణ తరగతులను గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో సమాజంలో రోజు, రోజుకు బాలికలు, మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టాలంటే ఎవరికి వారు కరాటే వంటి స్వీయరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. పలు పాఠశాల్లో విద్యార్థిని, విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తున్న కోచ్ పోతుగంటి శ్రీనివాస్‌ను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో లావూరి వెంకన్న, పాఠశాల ప్రత్యేకాధికారిణి పద్మరాణి, పాఠశాల సిబ్బంది అశ్విని, షాహీన్‌సుల్తాన్, అనిత, చంద్రకళ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జీసీడీవో

అన్నదానం

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక పాతూరుకు చెందిన ఇమ్మడి రమేష్-మౌనిక దంపతుల కుమార్తె స్మృతిగౌడ్ ఆరు నెలల వయస్సులోనే అనారోగ్యంతో మృతిచెందింది. గురువారం చిన్నారి మొదటి సంవత్సరీకం, బాలల దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రులు స్థానిక బధిరుల ఆశ్రమ పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు అల్పాహారం, అన్నదానం చేశారు. పాఠశాల నిర్వాహకులు ధార్ల భాస్కర్, ప్రిన్సిపల్ సురేష్, చంద్రయ్య, సైదా, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న రమేష్

విద్యుత్తు సరఫరాలో నేడు అంతరాయం

హాలియా, న్యూస్‌టుడే: అనుముల మండలం పులిమామిడి విద్యుత్తు ఉపకేంద్రం నుంచి నిడమనూరు మండలం ఎర్రబెల్లి ఉపకేంద్రం మధ్యలో కంపచెట్లు తొలగించుటకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 33 కేవీ లైన్ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని హాలియా ట్రాన్స్‌కో ఏఈ ధనరాజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనాథపురం, బంటువారిగూడెం, మర్లగడ్డగూడెం, పులిమామిడి, వంగాలగూడెం, రామడుగు, చింతగూడెం, తిమ్మాపురం, కుపాసిపల్లి గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కల్గుతుందని, విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

1హాలియా, న్యూస్‌టుడే: హాలియా వీఎస్ఆర్ స్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎండీ. ఆష్నా ఈ నెల 16, 17, 18, 19 తేదీల్లో మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు రాష్ట్ర కబడ్డీ జట్టులో స్థానం పొందారు. గురువారం పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటయ్య మాట్లాడుతూ.. ఈ నెల 3, 4, 5 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

మృతదేహంతో ఇంటి ఎదుట ఆందోళన

**చింతపల్లి, న్యూస్‌టు